# 'కరెన్సీ నోట్ల ముద్రణ' ఏ జాబితాలో ఉంది?

**స్క్రీనింగ్ టెస్ట్ - ఇండియన్ పాలిటీ**

## కేంద్ర - రాష్ట్రాల మధ్య శాసన, పరిపాలనా సంబంధాలు

**1. 'కరెన్సీ నోట్ల ముద్రణ' ఏ జాబితాలో ఉంది?**
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా
4) అవశిష్ట అధికారాలు

**2. 249, 250 అధికరణల ప్రకారం రాష్ట్ర జాబితాలోని అంశాలపై పార్లమెంట్ చేసిన చట్టాలకు, రాష్ట్ర శాసనసభ చేసిన చట్టాలకు వైరుధ్యం ఉంటే ఎవరి చట్టం చెల్లుబాటు అవుతుంది?**
1) కేంద్ర చట్టం 2) రాష్ట్రం చేసిన చట్టం
3) రాష్ట్రం నిర్ణయించిన చట్టం
4) సుప్రీంకోర్టు నిర్ణయించిన చట్టం

**3. రెండు లేదా అంత కంటే ఎక్కువ రాష్ట్రాలు కోరినప్పుడు పార్లమెంట్ రాష్ట్ర జాబితాపై చట్టం చేయవచ్చని తెలిపే అధికరణ ఏది?**
1) 251 2) 252 3) 253 4) 249

**4. 'డ్రాక్ట్రిన్ ఆఫ్ పిత్ అండ్ సబ్‌స్టెన్స్' అంటే?**
1) కేంద్ర - రాష్ట్రాల మధ్య మూడు జాబితాల్లో అధికారాల విభజన
2) కేంద్ర - రాష్ట్రాల మధ్య కొన్ని అధికరణలు వివాదాస్పదం కావడం
3) ఒక జాబితాలో పొందుపరిచిన అంశం సందర్భానుసారం మరో జాబితాలో పొందుపర్చిన అంశంతో కొంత వరకు అతిక్రమించడం
4) మూడు జాబితాలు దేనికి అవే విడివిడిగా పనిచేయడం

**5. పార్లమెంట్ చేసే శాసనాలకు సంబంధించి సరికాని అంశం ఏది?**
1) రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలోని అంశాలపై శాసనాలు చేసే అధికారం పార్లమెంట్‌కు మాత్రమే ఉంటుంది
2) పార్లమెంట్ దేశం మొత్తానికి శాసనాలు చేస్తుంది
3) 'సాంఘిక ప్రణాళిక' అంశంపై పార్లమెంట్ మాత్రమే శాసనం చేస్తుంది
4) 'అంతర్రాష్ట్ర వాణిజ్యం'కు సంబంధించి పార్లమెంట్ చట్టాలు చేస్తుంది

**6. రాష్ట్ర ప్రభుత్వాల భౌగోళిక పరిధికి వెలుపల ఉన్న అంశాలపై పార్లమెంట్ ఏ అధికరణ ప్రకారం చట్టాలు చేస్తుంది?**
1) 245 2) 246 3) 247 4) 248

**7. 'ఉమ్మడి జాబితా'కు సంబంధించి సరైన అంశాలు గుర్తించండి?**
ఎ) దీన్ని 'మూడో జాబితా'గా పరిగణిస్తారు
బి) 'డ్రాక్ట్రిన్ ఆఫ్ ఆక్యుపైడ్ ఫీల్డ్' సిద్ధాంతం ఇందులో ఉంది
సి) ఈ జాబితాలోని అంశాల సంఖ్యను 1976లో పెంచారు
డి) ఈ జాబితాలోని అంశాలు ప్రస్తుతం 52
ఇ) 'జనాభా నియంత్రణ' అంశం ఈ జాబితాలో లేదు
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి, డి, ఇ
3) ఎ, బి, సి 4) బి, సి, డి, ఇ

**8. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల శాసనాధికార పరిధిని ఏ అధికరణ వివరిస్తుంది?**
1) 245 2) 247 3) 246 4) 249

**9. పార్లమెంట్.. రాష్ట్ర జాబితాలోని అంశాలపై శాసనాలు చేసే అధికారం/ సందర్భానికి సంబంధించి సరికానిది?**
1) 249 అధికరణ ప్రకారం రాజ్యసభ తీర్మానం చేస్తే చట్టాలు చేస్తుంది
2) 250 అధికరణ ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు
3) రెండు లేదా మూడు రాష్ట్రాల కోరిక (అధికరణ 252)పై చట్టాలు చేస్తుంది
4) 360 అధికరణ ప్రకారం ఆర్థిక అత్యవసర పరిస్థితి విధించినప్పుడు చట్టాలు చేస్తుంది

**10. ఏ అధికరణ లేకపోతే పార్లమెంట్ చేసే చట్టాలు రాష్ట్రాల్లో అమలు చేయడం అసాధ్యమని అంబేద్కర్ భావించారు?**
1) 255 2) 256 3) 356 4) 32

**11. కేంద్ర - రాష్ట్రాల శాసన, పరిపాలన సంబంధాలకు సంబంధించి సరికాని అంశం ఏది?**
ఎ) శాసన సంబంధాలు 11వ భాగంలో 245 అధికరణ నుంచి 255 వరకు వివరించారు
బి) పరిపాలన సంబంధాలు 256 అధికరణ నుంచి 263 వరకు వివరించారు
సి) కేంద్ర శాసన, పరిపాలన సంబంధాలు వరసగా 11, 12 భాగాల్లో వివరించారు
డి) కేంద్రం-రాష్ట్రాల శాసన అధికార జాబితాలను 7వ షెడ్యూల్‌లో పొందుపర్చారు
ఇ) కొన్ని అధికార జాబితాలు 13వ భాగంలో ఉన్నాయి
1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి
3) ఇ మాత్రమే 4) డి, ఇ మాత్రమే

**12. అధికరణ 257కు సంబంధించి సరైన అంశాలు గుర్తించండి?**
ఎ) రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం నియంత్రణను తెలుపుతుంది
బి) జాతీయ లేదా సైనిక ప్రాధాన్యత కలిగిన సమాచార వ్యవస్థ ఏర్పాటు, నిర్వహణకు సంబంధించి కేంద్రం ఆదేశాలు జారీ చేస్తుంది
సి) రైల్వే మార్గాల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యల గురించి కేంద్రం ఆదేశాలు జారీ చేస్తుంది
డి) కేంద్ర ఆదేశాల ప్రకారం సమాచార, రైల్వే లాంటి సంస్థలను రక్షించినందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అదనపు వ్యయం చెల్లించాలి
ఇ) రాష్ట్రపతి ఈ విషయంలో మధ్యవర్తి (arbitrator)గా వ్యవహరిస్తారు
1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి
3) ఎ, బి, సి, ఇ 4) సి, డి, ఇ

**13. అధికరణ 258 ఏ అంశాన్ని తెలుపుతుంది?**
1) కేంద్ర ప్రభుత్వ అధికారాలను రాష్ట్రాలకు సంక్రమింపజేయడం
2) రాష్ట్రాలు తమ అధికారాలను కేంద్రానికి సంక్రమింపజేయడం
3) కేంద్రం తమ అధికారాలను స్థానిక సంస్థలకు సంక్రమింపజేయడం
4) రాష్ట్రాలు తమ అధికారాలను స్థానిక సంస్థలకు సంక్రమింపజేయడం

**ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రత్యేకం**

**14. 1956లో చేసిన 7వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఏ అంశాన్ని చేర్చారు?**
1) రాష్ట్ర ప్రభుత్వం కొన్ని అంశాలను కేంద్రానికి సంక్రమింపజేయడం
2) కేంద్ర ప్రభుత్వం కొన్ని అంశాలను రాష్ట్రాలకు సంక్రమింపజేయడం
3) రాష్ట్ర ప్రభుత్వం కొన్ని అధికారాలను రాష్ట్రపతికి సంక్రమింపజేయడం
4) కేంద్ర ప్రభుత్వం కొన్ని అధికారాలను రాష్ట్రపతికి సంక్రమింపజేయడం

**15. అధికరణ 263కు సంబంధించి సరైన అంశాన్ని గుర్తించండి?**
ఎ) దీన్ని రాష్ట్రపతి ఏర్పాటు చేస్తారు
బి) అంతర్రాష్ట్ర మండలి సమావేశానికి ప్రధాని అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు
సి) దీనిలో ఆరుగురు కేంద్ర మంత్రులు సభ్యులుగా ఉంటారు
డి) అంతర్రాష్ట్ర మండలి 1990 మే 28న ఏర్పాటైంది
ఇ) అంతర్రాష్ట్ర మండలి ఇప్పటి వరకు 26 పర్యాయాలు సమావేశమైంది
1) ఎ, బి 2) ఎ, బి, సి, డి
3) ఎ, బి, సి, ఇ 4) బి, సి, డి, ఇ

**16. అధికరణ 262 ప్రకారం కృష్ణా నదీ జలాల ట్రిబ్యునల్ మొదటిసారి ఎప్పుడు ఏర్పడింది?**
1) 1969 2) 1990
3) 2004 4) 1968

**17. అధికరణ 256 అమలులో సమస్యలు తలెత్తితే కేంద్రం లేదా రాష్ట్రాలు పరిష్కరించుకోవాలి తప్ప మూడో వ్యక్తి ఈ అంశంలో కల్పించుకోరాదని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది?**
1) అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్, జబల్‌పూర్ Vs శివకాంత్ శుక్లా (1976)
2) ఉత్కళ్ కాంట్రాక్టర్స్ Vs స్టేట్ ఆఫ్ ఒడిశా (1987)
3) ఎల్ఐసీ Vs స్టేట్ ఆఫ్ కర్ణాటక (1985)
4) ఉకా Vs స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర (1963)

**18. పార్లమెంట్ సభ్యుల అనర్హతలను 102వ అధికరణ ప్రకారం మాత్రమే పార్లమెంట్ నిర్ణయించాలి, ఈ విషయాలు అవశిష్ట అధికారాల పరిధిలోకి రావు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది?**
1) లిల్లీ థామస్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా (2013)
2) మద్రాస్ బార్ అసోసియేషన్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా (2015)
3) ఎల్ఐసీ Vs స్టేట్ ఆఫ్ కర్ణాటక (1985)
4) ఉకా Vs స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర (1963)

**19. 'వార్తా పత్రికలు' ఏ జాబితాలో భాగం?**
1) కేంద్ర జాబితా 2) ఉమ్మడి జాబితా
3) రాష్ట్ర జాబితా 4) అవశిష్టాధికారాలు

**20. రాష్ట్ర శాసనసభ తను చేసిన శాసన అధికార పరిధిని ఎప్పుడు దాటవచ్చు?**
1) కేంద్ర అనుమతితో
2) రాష్ట్రపతి అనుమతితో
3) శాసన పరిధిని దాటి వ్యవహరించరాదు
4) సుప్రీంకోర్టు లేదా గవర్నర్ అనుమతితో దాటవచ్చు

**21. 'బ్యాంకింగ్ రంగం' ఏ జాబితాలోని అంశం?**
1) రాష్ట్ర జాబితా 2) కేంద్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) ప్రత్యేక అంశం

**22. అధికరణ 249 ప్రకారం కేంద్రం చేసిన శాసనం కాలపరిమితి ముగిసిన తర్వాత ఎంత కాలం అమల్లో ఉంటుంది?**
1) ఏడాది 2) 3 నెలలు
3) 6 నెలలు 4) 9 నెలలు

**23. విదేశాలతో కేంద్రం చేసుకున్న ఒప్పందం లేదా సంధి అమలుకు చట్టాలు చేసేది?**
1) పార్లమెంట్
2) పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు
3) పార్లమెంట్, నగర రాష్ట్రాలు
4) రాజ్యాంగం స్పష్టపర్చలేదు

**24. రాష్ట్ర జాబితాలోని అంశాలను సవరించే అధికారం దేనికి ఉంది?**
1) పార్లమెంట్
2) పార్లమెంట్, రాష్ట్రాల శాసనసభలు
3) రాష్ట్ర శాసనసభలకు మాత్రమే ఉంటుంది
4) పార్లమెంట్, రాష్ట్రపతి

**25. రాష్ట్రపతి ముందస్తు అనుమతి లేకుండా కేంద్ర ప్రభుత్వం చట్టం చేయవచ్చా?**
1) చేయవచ్చు
2) చేయడానికి వీలులేదు
3) సుప్రీంకోర్టు అనుమతితో చేయవచ్చు
4) పైవేవీకావు

**26. కింది వాటిలో సరికాని అంశం ఏది?**
1) అధికరణ 254 - కేంద్ర, రాష్ట్రాల మధ్య వైరుధ్యం ఉన్న సందర్భాల గురించి తెలుపుతుంది
2) అధికరణ 263 - అంతర్రాష్ట్ర మండలి గురించి తెలుపుతుంది
3) అధికరణ 262 - నదీ జలాల ట్రిబ్యునళ్ల గురించి తెలుపుతుంది
4) అధికరణ 253 - అంతర్రాష్ట్రాల గురించి తెలుపుతుంది

**27. కేంద్ర - రాష్ట్రాల శాసన సంబంధాలను మొత్తం ఎన్ని అధికరణాల్లో పొందుపర్చారు?**
1) 10 2) 11 3) 12 4) 13

**28. రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలో లేని అంశాలపై పన్ను విధించే అధికారం ఎవరికి /దేనికి ఉంటుంది?**
1) రాష్ట్రపతి 2) కేంద్రం, రాష్ట్రాలకు
3) పార్లమెంట్ 4) ప్రధానమంత్రి

**29. భారతదేశంలో అవశిష్టాధికారాలు ఎవరికి కల్పించారు?**
1) రాష్ట్రాలకు 2) రాష్ట్రపతికి
3) కేంద్రానికి 4) కేంద్రం, రాష్ట్రాలకు

**30. ఏ జాబితాలోనూ లేని అంశాలను ఏమంటారు?**
1) ప్రత్యేక అధికారాలు
2) అవశిష్ట అధికారాలు
3) రాజ్యాంగాధికారాలు 4) పైవేవీకావు

**31. అధికరణ 250కి సంబంధించి సరైన అంశాలు గుర్తించండి?**
ఎ) జాతీయ అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు రాష్ట్ర జాబితాపై పార్లమెంట్ చట్టాలు చేస్తుంది
బి) జాతీయ అత్యవసర పరిస్థితి ముగిసిన తర్వాత కూడా ఏడాది వరకు పార్లమెంట్ చట్టాలు చేస్తుంది
సి) జాతీయ అత్యవసర పరిస్థితి ముగిసిన తర్వాత ఆరు నెలల మాత్రమే పార్లమెంట్ చేసిన చట్టాలు చెల్లుతాయి
డి) జాతీయ అత్యవసర పరిస్థితుల్లో రాష్ట్ర జాబితాలోని ఏ అంశాలపై అయినా పార్లమెంట్ చట్టాలు చేస్తుంది
1) ఎ, సి, డి 2) ఎ, బి, సి, డి
3) ఎ, సి 4) ఎ, డి

**32. కేంద్ర - రాష్ట్రాల మధ్య పరిపాలనాధికారాలను ఎన్ని అధికరణల్లో పొందుపర్చారు?**
1) 11 2) 10 3) 8 4) 9

**33. రాష్ట్రాలు తమ కార్యనిర్వాహక అధికారాలను కేంద్ర ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాలకు భంగం కలగకుండా ఉపయోగించాలని ఏ అధికరణ తెలుపుతుంది?**
1) 254 2) 255
3) 256 4) 257

**34. రాష్ట్రాలు ఏ జాబితాలోని అంశాలపై కార్యనిర్వాహణాధికారాన్ని కలిగి ఉంటాయి?**
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) కేంద్ర, రాష్ట్ర జాబితా
4) పైవేవీకావు

**35. కేంద్ర -రాష్ట్రాల మధ్య అదనపు వ్యయానికి సంబంధించి ఒప్పందం కుదరని సందర్భంలో ఎవరు 'మధ్యవర్తి'గా వ్యవహరిస్తారు?**
1) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
2) రాష్ట్రపతి
3) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియమించిన వ్యక్తి
4) రాష్ట్రపతి నియమించిన వ్యక్తి

**36. 44వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా కేంద్ర పరిపాలన సంబంధాల్లో చేర్చిన అంశం ఏది?**
1) రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని అధికారాలను కేంద్రానికి సంక్రమింపజేయడం
2) కేంద్ర ప్రభుత్వం తన అధికారాలను రాష్ట్రాలకు సంక్రమింపజేయడం
3) సాయుధ దళాలను పంపడం ద్వారా రాష్ట్రాలకు కేంద్రం సహకారం
4) అదనపు వ్యయాన్ని కేంద్రం రాష్ట్రాలకు ఇవ్వాలి

**37. అధికరణ 261 ఏ విషయాన్ని తెలుపుతోంది?**
1) కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ చట్టాలు, రికార్డులు, న్యాయపరమైన చర్యలను దేశమంతా గౌరవించాలి
2) సివిల్ న్యాయస్థానాలు వెలవరించే అంతిమ తీర్పులు దేశంలోని ఏ ప్రాంతంలో నైనా చట్ట ప్రకారం అమలు చేయవచ్చు
3) వీటిపై పార్లమెంట్ శాసనాలు చేస్తుంది
4) పైవన్నీ

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 1 | 2) 1 | 3) 2 | 4) 3 | 5) 3 |
| 6) 2 | 7) 1 | 8) 1 | 9) 4 | 10) 2 |
| 11) 3 | 12) 2 | 13) 1 | 14) 1 | 15) 2 |
| 16) 1 | 17) 1 | 18) 1 | 19) 2 | 20) 3 |
| 21) 2 | 22) 3 | 23) 1 | 24) 2 | 25) 1 |
| 26) 4 | 27) 2 | 28) 3 | 29) 3 | 30) 2 |
| 31) 1 | 32) 3 | 33) 3 | 34) 2 | 35) 3 |
| 36) 3 | 37) 4 | | | |